

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా. 6:25 (శుక్రవారం)
సెహరీ
ఉ. 4:47 (శనివారం)

నిత్యావసరాల ధరలపై

## పటిష్ట పర్యవేక్షణ కీలకం



వివరాలు 2లో...

- సామాన్య ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు సమష్టి కృషి అవసరం
- భవిష్యత్తు ప్రణాళికపై ఏప్రిల్‌లో వర్క్‌షాప్
- ఉత్పత్తి, వినియోగ, వ్యాపార వర్గాలతో మేధో మథనం
- ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2

18వ వసంతంలోకి... నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 28 మార్చి 2025 పేజీలు 8

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా

# 508 మెగా నేత్రాలు



(జగ్గయ్యపేట, మార్చి 27, మేజర్ న్యూస్)

- నేరాల నియంత్రణలో దిక్సూచిగా జగ్గయ్యపేట
- నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం : హోంమంత్రి వంగలపూడి అనిత

7



మలబార్ షోరూమ్ ఏర్పాటు

## సంతోషాన్ని ఇచ్చింది

- ఇప్పటి వరకు రోల్డ్ గోల్డ్‌కు ప్రసిద్ధి చెందిన మచిలీపట్నం
- మలబార్ రాకతో గోల్డ్ కు ప్రసిద్ధి కానున్న మచిలీపట్నం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి రవీంద్ర

మచిలీపట్నం, మేజర్ న్యూస్ : ఇప్పటి వరకు రోల్డ్ గోల్డ్ పరిశ్రమకు ప్రసిద్ధిగా ఉన్న మచిలీపట్నం మలబార్ షోరూమ్ ప్రారంభంతో మేలిమి బంగారానికి కూడా ప్రసిద్ధిగా ● 2లో..

## సీఎం విజన్‌కు అనుగుణంగా ప్రణాళికలు



- 2047 నాటికి మురికి వాడల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- విజన్ 2047 పదిసూత్రాల అమలుతో రాష్ట్రంలో అన్ని రంగాలు ముందజ ఖాయం
- అర్బన్ డెవలప్ మెంట్‌కు కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించడం హర్షనీయం
- పట్టణాల అభివృద్ధికి ప్లానర్లు,ఆర్కిటెక్ట్‌లు తమ వంతు సహకారం అందించాలి
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ బ్యూరో, మార్చి 27, మేజర్ న్యూస్ :** 2047 నాటికి మన రాష్ట్రం మురికివాడల రహితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. స్వర్ణాంధ్ర 2047పై నేషనల్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఒక రోజు వర్క్ షాపును స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విజన్ 2047లో పది సూత్రాల అమలుతో మనరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలన్నదే మిగతా 2లో...

# డైట్ విద్యార్థినికి వేధింపులు - డిప్యుటేషన్ ఉపాధ్యాయుడి సస్పెన్షన్



## స్కూల్ అసిస్టెంట్ హరికిరణ్ సస్పెండ్ చేస్తూ డీఈవో రామారావు ఆదేశాలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్)లో డిప్యుటేషన్‌పై బోధన చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ డీఈవో రామారావు ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల్లో ఉన్న సమాచారం మేరకు డైట్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని ఒకరు ఆవరణలోని వసతి గృహంలో ఉంటున్నారు. డిప్యుటేషన్‌పై ఇక్కడ బోధన చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ కె.హరికిరణ్ 20 రోజులుగా ఆమెను వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యార్థినితో అనుచిత సంభాషించడం, ప్రవర్తించడం, ఆడియో, వీడియో కాల్స్ చేయడం, ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడడం, అభ్యంతరకర సందేశాలు పంపడం చేశారు. బాధితురాలు తోటి విద్యార్థినులకు తన బాధను చెప్పుకున్నారు. తాను ఈ వేధింపులను భరించలేనని ఆత్మహత్య చేసుకుంటానని కూడా వాపోయారు. చివరకు సహచర విద్యార్థుల సూచనలతో ఆమె ప్రిన్సిపల్ సలీంబాషాకు తన ఆవేదనను చెప్పారు. హరికిరణ్ ఆమె సెల్‌కు పంపిన సంభాషణలు, ఆడియో, వీడియోలను అందించారు. దీంతో ఆమె ఫిర్యాదును ప్రిన్సిపల్ నేరుగా ఉన్నతాధికారులకు అందజేశారు. దీంతో హరికిరణ్‌ను సస్పెండ్ చేస్తూ, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ విధులకు దూరంగా ఉంచాలని డీఈవో ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు బుధవారం డైట్ ప్రిన్సిపల్, ఎంఈవో, హెచ్ఎంలకు పంపారు. తదుపరి అతడిపై పోలీస్ కేసు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని కూడా సూచించారు. ఈ విషయాలు వెలుగు చూస్తుండటంతో మంగళవారం సదరు విద్యార్థిని వసతిగృహంలో అస్వస్థతకు గురై పడిపోయారు. ఆమెను స్వగ్రామానికి పంపడానికి బంధువులను పిలిపించగా చదువు కోసం పంపితే తమ బిడ్డ జీవితాన్ని అల్లరిపాలు చేశారంట ఆవేదనతో కళాశాలనుండి వెళ్ళినట్లు తెలిసింది.

# ఉప సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన మరీదు ఉషారాణి

**గన్నవరం (ఉంగుటూరు), మార్చి 27, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలంలోని పెద్ద ఆవుటపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక ప్రిసైడింగ్ అధికారి టీ.వీ.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం వారు ఇచ్చిన ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలంలోని పెద్ద ఆవుటపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ప్రిసైడింగ్ అధికారి టీ.వీ.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించారు. పెద్ద ఆవుటపల్లి ఉప సర్పంచ్ గా 8వ వార్డు సభ్యురాలు అయిన మరీద్ ఉషారాణి (టిడిపి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన మరీదు ఉషారాణికి ప్రిసైడింగ్ అధికారి టి.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొండేటి



వెంకటేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ల హనోక్, గన్నవరం ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, పెద్ద ఆవుటపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడేపూడి రమాదేవికి చైర్మన్ కృష్ణకుమారి నివాళులు



**నందిగామ, మార్చి 27, మేజర్ న్యూస్ :** పట్టణ వాస్తవ్యులు బోడేపూడీ రమాదేవి దశదినకర్మ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. గురువారం నాడు ఓసి క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని బోడేపూడి రమాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆవిడ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి కుటుంబ సభ్యులు వంశీ, కూటమి నాయకులు ఉన్నం సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

## మేల తాళాలతో అమ్మవారికి పుట్టింటి సారే...



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరులో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర సందర్భంగా పుట్టింటి వారైనా కంచర్లపల్లి వంశీయులు గత 50 సంవత్సరాలు నుండి అమ్మవారికి పుట్టింటి సారే నేల తాళాలతో అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వేరే ఊర్లో ఉంటున్న కంచర్లపల్లి వంశీకులు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కోడూరు గ్రామంలో ని కొలువైయున్న శ్రీ గంగాభవాని అమ్మవారి జాతర మహోత్సవం లో భాగంగా ఈరోజు చిన్న అమ్మవారి బ్రహ్మోత్సవం జరుగుచున్నది. శ్రీ గంగా భవాని అమ్మవారి గ్రామోత్సవంలో భాగంగా చిన్న అమ్మవారికి పూజలు చేసి ఎస్ఐకే చాణిక్య దంపతులు స్టేషన్ పూజ గదికి తీసుకువెళ్లారు.



## బుజ్జి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**పమిడిముక్కల మార్చి 27 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామంలో వంపుగడవల నాగరాజు(బుజ్జి) మరణించగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గురువారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా నిలబడతానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజాతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసూల్ కుటుంబానికి లారీ ఓనర్స్ అసోసియేషన్ చేయూత



**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులతో ఇటివల చనిపోయిన లారీ యజమాని రసూల్ ఖాన్ కుటుంబానికి గుడివాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ బాసటగా నిలిచింది. గుడివాడ లారీ ఓనర్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అడుసుమిల్లి శ్రీనివాస్ నేతృత్వంలో సభ్యులు రూ. 35 వేలు ఆర్థిక సహాయాన్ని రసూల్ కుటుంబానికి గురువారం అందజేశారు. 11వ వార్డులోని రసూల్ ఖాన్ ఇటివల ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన విషయం తెల్సిందే. లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు అడుసుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మృతి చెందిన రసూల్ ఖాన్ తల్లికి రూ.16,116, భార్యకి రూ.17,500 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ గోళ్ల శివ, సభ్యులు ఆవుల రఘు, అడ్డాల నాని, మైనేని ఆనంద్, మణికంఠ, టిడిపి నాయకులు సయ్యద్ జాబీన్, బిస్మిల్లా, రబ్బానీ తదితరుల పాల్గొన్నారు

## అవనిగడ్డ గ్రామ ఉపసర్పంచ్ పై అవిశ్వాస తీర్మానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణపై పంచాయతీ వార్డు సభ్యులు కొందరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగోపాల్ నేతృత్వంలో ఎంపీడీవో ఎం.మరియాదేవికి గురువారం అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశారు. అదేవిధంగా గ్రామ కార్యదర్శి బి అనిత కు కూడా నోటీసు అందజేశారు తక్షణమే పంచాయతీ కార్యవర్గాన్ని సమావేశపరచి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ నోటీసులో మెజార్టీ సభ్యులు సంతకాలు చేసినట్లు తెలిపారు. సత్యనారాయణ తన వ్యాపారాల వల్ల ఉపసర్పంచ్ విధుల కు న్యాయం చేయలేకపోతున్నందున ఈ అవిశ్వాసాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఇతర సభ్యులు తెలిపారు.

## కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వావస నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం స్థానిక 3వ వార్డు కోదండ రామాలయంలో 30వ తేదీ సాయంత్రం 6 గంటలు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ గురువారము గుడివాక వారి పాలెం లో విలేకరులకు తెలిపారు అవనిగడ్డ గ్రామంలో మూడవ వార్డు గుర్రప్ప చెరువు వద్ద వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామాలయంను తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఎన్నుకున్న జిల్లాలో ఏకైక దేవాలయంలో బ్రహ్మశ్రీ శ్రీ క్రోవి శ్రీరామ్మూర్తి చే ఆదివారం సాయంత్రం 6 గంటలకు పంచాంగ శ్రవణం జరుగుతుందని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు విరివిగా పాల్గొని పంచాంగ శ్రావణం ఆలకించి ఉగాది పచ్చడి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా కోరారు.

## సరికొత్త రూపులో క్లాసిక్ 650



**విజయవాడ మేజర్ న్యూస్ :** మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామి రాయల్ ఎన్‌ఫీల్డ్, క్లాసిక్ 650ని భారతదేశంలో రూ.3,37,000 నుంచి ప్రారంభమయ్యే ధరలో విడుదల చేసింది. క్లాసిక్ శ్రేణి వారసత్వంపై తయారైన క్లాసిక్ 650, కాలాతీత సౌందర్యం, ఆధునిక డిజైన్ సూచనలు, అధునాతన హస్తకళను మోటార్‌సైక్లింగ్ శాశ్వత స్ఫూర్తితో సంపూర్ణంగా మిళితం చేస్తుంది. క్లాసిక్ 650 ఆవిష్కరణ గురించి ఐషర్ మోటార్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి గోవిందరాజన్ మాట్లాడుతూ, క్లాసిక్ డీఎన్ఏని ఇష్టపడేవారికి, ఇది మరింత శక్తిని, బహుముఖ ప్రజ్ఞను కోరుకునే వారికి మరింత ఆకాంక్షాత్మక ఎంపికగా చేస్తుందని అన్నారు. క్లాసిక్ 650తో, మోటార్‌సైకిళ్లను నిర్మించడం మాత్రమే కాదు.. రాబోయే తరాలకు స్వచ్ఛమైన మోటార్‌సైక్లింగ్ సారాన్ని కాపాడుతున్నామని పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ సంఘ జాతీయ నాయకులు మీరాహుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నందిగామ, మార్చి 27, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెద్దమసీదులో సుమారు 300మందికి ఫ్రుట్స్,స్వీట్లను ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్పేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు,అసోసియేషన్ అఫ్ ప్రింట్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్ జర్నలిస్టులు, మసీదు ముత్తవలి మహ్మద్ ఖాజామొహీద్దీన్,ముస్లీమ్ పెద్దలు సయ్యద్ కరీముల్లా,ఎంఏఖాజా,తదితరులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా మీరాహుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రంలో జర్నలిస్టులు పఠాన్ సైదాఖాన్, షేక్ అదాంషఫీ, పి.అల్లావుద్దీన్ ఖాన్, ముస్తాఫా,చంద్రశేఖర్, సూరా నవీన్, పఠాన్ మీరా ఖాన్, రబ్బానీ, మహమ్మద్ నిహాల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన కోగంటి

**కంచికచర్ల, మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరులు, సోదరీమణులు ఆనందంగా పండగ జరుపుకోవాలని సదుద్దేశంతో గొట్టుముక్కల గ్రామంలో రంజాన్ తోఫా గురువారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి 11 సరుకులతో కూడిన సంచులను అందించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రామ నాయకులను కోగంటి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుల్లిమల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, ముస్లిం పెద్దలు లాల్ సాహెబ్, షేక్ సలీమ్, గ్రామ పెద్దలు గుదే రంగారావు,చాగంటి సీతారామయ్య, చాగంటి రామారావు, బండి వెంకట్రావు, గోగినేని శ్రీనివాస్, గొర్రెపాటి ప్రభాకర్, గుదే వెంకటేశ్వరరావు, గోగినేని రామారావు, బండ్లమూడి గోవర్ధన్, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోపిదేవి పుణ్యక్షేత్రం దర్శించుకున్న రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు



**మోపిదేవి మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయం, సహకార శాఖ, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ, డైయిరీ డెవలప్మెంట్, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం సాయంత్రం కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవి పుణ్యక్షేత్రం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు దంపతులకు అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈవో దాసరి శ్రీరామ వరప్రసాద్, టీడీపీ నాయకులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. దేవస్థానం వేదపండితులు మంత్రి అచ్చెన్నాయుడు దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అచ్చెన్నాయుడు దంపతులు స్వామివారి నాగపుట్టలో పాలు పోసి పూజలు చేశారు. గర్భాలయంలో కొలువై ఉన్న శ్రీవల్లి దేవస్థాన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు దంపతులను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్, వేద పండితులు ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటం, ప్రసాదం, పట్టు వస్త్రాలు బహుకరించి ఘనంగా సత్కరించి వేద ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో నియోజవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సబ్ ట్రెజరీ కార్యాలయ సీనియర్ అకౌంటెంట్ ఎం.రవికి ఎస్టీవోగా పదోన్నతి



**గన్నవరం, మార్చి 27, మేజర్ న్యూస్ :** గన్నవరం సబ్ ట్రెజరరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్గా పని చేస్తున్న ఎం.రవికి ఎస్టీవోగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొవ్వ ఎస్టీవోగా వెళుతున్న రవిని గురువారం ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యాలయంలో నాయకులు దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు వి.సాంబశివరావు మాట్లాడుతూ ఉద్యోగులకు తనవంతు సహకారాన్ని అందించారని చెప్పారు. సబ్ ట్రెజరరీ కార్యాలయంలో ఉద్యోగులకు సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండా వెంటనే చేసి పెట్టి అందరి మన్ననలు పొందారన్నారు. విలువలు కలిగిన రవి మరిన్ని పదోన్నతులు పొంది ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, అందరికి మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. ఎస్టీవో నాగరాజు, హరీష్, విజయకుమార్, కిషోర్ నాయకులు దామెర సీతారామయ్య, శ్రీనివాస్, శివ ప్రసాద్, నెప్పలి శివకుమార్,కంకిపాడు వెంకటేశ్వరరావు, మరీదు వరప్రసాద్, దాసరి శివప్రసాద్, కెవిఎస్. జగదీశ్వరరావు, నాయక్, జోజయ్య తదితరులు పాల్గొన్నారు

# బాబా ఫరీద్ వారి బోధనలు ఆధ్యాత్మిక జ్ఞానోదయం నిజాం బాబా వెల్లడి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** హుజూర్ హజరత్ బాబా ఫరీదుద్దీన్ గంజ్ ఏ షక్కర్ వారి లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని నిజాం బాబా తెలిపారు. గురువారం జంపని దర్బార్లో ఉపవాస దీక్ష పరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ మహా దివ్య కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు పీర్ ఓ ముర్షిద్ హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి సంపూర్ణ ఆశీస్సులతో ఆస్థాన అతా ఏ బాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్ జంపని లో సజ్జాదా అల్ ఖాద్రియ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరీ సోహార్వర్ది అతా నిజాం బాబా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ బాబా ఫరీద్ వారి బోధనలు ఆధ్యాత్మిక జ్ఞానోదయం, ప్రేమ, దైవిక భక్తి యొక్క సూఫీ సూత్రాలను ప్రతిబింబిస్తాయని అందరు ఆధ్యాత్మిక జ్ఞానోదయం పొందాలని, ప్రేమ, భక్తి ద్వారా దైవానుగ్రహం పొందడాన్ని ప్రోత్సహిస్తాయి అన్నారు. ఇతరులను చూసి అసూయపడటం కంటే, ఉన్నదానితో సంతృప్తి చెందడం యొక్క ప్రాముఖ్యతను బాబా ఫరీద్ వారు సూచించారు అన్నారు. హోదా సాధించడానికి మిమ్మల్ని మీరు దిగజార్చుకోకండి అని వారు బోధించేవారు అని తెలిపారు. ఏ ప్రదేశంలోనైనా మంణాన్ని మర్చిపోవద్దు అని, సుఖం, సౌకర్యాన్ని కోరుకుంటే, అసూయపడవద్దని, అంతర్గత స్వభావాన్ని బాహ్య స్వభావం కంటే మెరుగ్గా ఉంచుకోవాలన్నారు. గురువుల మార్గం అన్నింటికంటే అత్యున్నతమైనదని అది అన్ని అవగాహనలకు అతీతమైనదనే బాబా ఫరీద్ వారి బోధలను గుర్తు చేశారు. ఉపవాస దీక్షను ఆచరించే వారికి పోషకమైన ఇఫ్తార్ విందు, కుల, మత, జాతి, వర్గ భేదం లేకుండా అందరికి లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ ఘనంగా నిర్వహిస్తున్నట్లు, రంజాన్ మాసం 30 రోజులు ఉపవాస దీక్ష లో ఉన్నవారితో పాటు కుల మత భేదం లేకుండా అందరికి అన్న సమారాధన దైవ కృపతో, సూఫీ మహనీయులు ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు పీర్ ఓ ముర్షిద్ హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు అతా నిజాం బాబా తెలిపారు.




## పేద ముస్లిం సోదరులకు జేయం ఫౌండేషన్ వారి రంజాన్ తోఫా

**కంచికచర్ల మార్చి 27 మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగకు ప్రతి పేద ముస్లిం కుటుంబాలలో ఆనందం చూడాలన్నదే జె యం ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. రంజాన్ పండుగను ముస్లింలందరూ సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో పెండ్యాల గ్రామంలో జే యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం చేశారు. పెండ్యాల గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్ తదితర పట్టణాల్లో స్థిరపడ్డారు. వారు ఎంత దూర ప్రాంతాల్లో ఉన్నప్పటికి రంజాన్ పండుగకు మాత్రం స్వగ్రామైన పెండ్యాల గ్రామంకు రావడం ఆనవాయితీగా వస్తుంది. ఉద్యోగాలు,వ్యాపారాల నిమిత్తం పట్టణాలలో స్థిరపడిన వారిలో కొందరు జే యం ఫౌండేషన్ గా ఏర్పడి పెండ్యాల గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడం క్రమం తప్పకుండా కొంతకాలంగా కొనసాగుతోంది. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం, విపత్కర పరిస్థితులలో ఆదుకోవడం, పండుగ సందర్భాల్లో ప్రజలకు తోఫాలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు జే యం ఫౌండేషన్ నిర్వహిస్తోంది. అదే క్రమంలో తాజాగా ఈ ఏడాది కూడా జే ఎం ఫౌండేషన్, స్థానిక మత పెద్దల ద్వారా 350 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. రానున్న కాలంలో తమ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు జె యం ఫౌండేషన్, జెయం యూత్ నాయకులు తెలిపారు.

## 2వ రోజు చిరుధాన్యాలపై శిక్షణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్. జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ఆధ్వర్యంలో మహిళలకు "చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ " పై కె వి కె లో 2 వ రోజు శిక్షణ నిర్వహించారు డా,,, సమన్వయ కర్త, డా. సుధారాణి మాట్లాడుతూ రాగుల ఉపయోగాలు, లభించే పోషకాల, విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణీ, రాగులు, జొన్నల ఆరోగ్య ప్రయోజనాలను వివరించి రాగులతో చాక్లెట్‌లు, చిరుధాన్యాల ఆధారిత న్యూట్రి బార్ తయారి విధానాన్ని వివరించి తయారు చేయించారు. కేవికే శాస్త్రవేత్త డా. కె.రేవతి ఘంటశాల పాలెం గ్రామ మహిళలూ పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన



**నందివాడ,మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు నందివాడ ఎస్ఐ కె. శ్రీనివాసు గురువారం నందివాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ట్రాఫిక్, ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు పాటించాలని, ఎటువంటి చెడు నడత కలిగి ఉండకుండా డ్రగ్స్, గంజాయి మత్తుపదార్థాలు వంటి వాటికి బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపి వారితో ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలు వల్ల యువత నాశనం కాకుండా ఉండటం కోసం కృష్ణాజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. దీనిలో భాగంగా గంజాయి రవాణా చేసేవారిని గంజాయి మత్తు పదార్థాలు సేవించే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేశారు. అదేవిధంగా గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఇవ్వవలసిందిగా విద్యార్దులను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కుని జీవితాల్ని నాశనం చేసుకోవద్దని కోరారు. ఈగల్ టీం, డయల్ 112, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు వంటి వాటి పై అవగాహన కల్పించారు.

## డ్వాక్రా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం



**గుడివాడ, మేజర్ న్యూస్ :** డ్వాక్రా సంఘాల ద్వారా త్వరలో ప్రకృతి వ్యవసాయం చేయాలని ప్రభుత్వం భావిస్తుందని వ్యవసాయ అధికారిణి ఎన్ రమాదేవి పేర్కొన్నారు. గుడివాడ మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో రూరల్ మండలం పలు గ్రామాల డీఆర్డిఏ, ఎపిసిఎన్ఎఫ్ సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం ఇకపై గ్రామ స్థాయిలో అమలు చేయాలన్నారు. సార్వత్రిక సూత్రాలు, ప్రకృతి వ్యవసాయం విధానాలపై పలు గ్రామల విఓఏలకు శిక్షణ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి. అనంతలక్ష్మి, ఏఇఏ అనిత, ప్రదీఫ్, సాయి, గంగరాజు, రిబాక, లక్ష్మీ, అదర్శ రైతు పిచ్చేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా రాణి సేవలు అభినందనీయం






**పామర్రు మార్చి 27 మేజర్ న్యూస్ :** ఎంతోమంది చిన్నారుల భవిష్యత్తుకు ఉన్నత బాటలు వేసిన ప్రధానోపాధ్యాయురాలు ఆలపాటి ఇందిరారాణి అభినందనీయులని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రులోని కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆలపాటి ఇందిరారాణి పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా పాఠశాల విద్యా కుటుంబం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 36 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది వారికి మంచి భవిష్యత్తును అందించిన ఇందిరా రాణి సేవలు మరువలేనివన్నారు. ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలుగా ఆమె పనిచేసిన పదవీకాలంలో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. పదవి విరమణ చేసిన తర్వాత కూడా ఆమె తన జీవితాన్ని సమాజ సేవకు వినియోగించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఇందిరా రాణి దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీవిద్యార్థులు కూడా ఇందిరా రాణిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ఇందిరా రాణి సేవలను కొనియాడి ఆమెను అభినందించారు.

# చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అవనిగడ్డకు మహా ప్రస్థాన రథం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాప్రస్థానం రథాన్ని గురువారం సిద్ధం చేశారు. అవనిగడ్డలో చనిపోయిన వారిని స్మశాన వాటికకు తీసుకు వెళ్లేందుకు ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అవనిగడ్డలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ సంస్థ మహాప్రస్థాన రథాన్ని సిద్ధం చేసింది. అవనిగడ్డలో ఎవరైనా మరణిస్తే స్మశాన వాటికకు తీసుకు వెళ్లాలంటే కొత్తపేట ఘాట్ వరకు వెళ్ళాల్సి రావడంతో దాదాపు నాలుగు కిలోమీటర్లు మోయాల్సిన పరిస్థితి ఉంది. దీంతో విధిలేక సరుకులు రవాణా చేసే వాహనంపై మృతదేహాన్ని ఉంచి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఈ ఇబ్బందులు గమనించిన చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ సంస్థ మృతుడికి అంతిమ యాత్ర గౌరవ ప్రదంగా జరగాలన్న తలంపుతో మహాప్రస్థాన రథాన్ని సుందరంగా తయారు చేసి ప్రజల వినియోగం కోసం సిద్ధం చేసింది.. అవనిగడ్డ కోర్టు సెంటర్లోని చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ కార్యాలయం వద్ద ఈ మహాప్రస్థాన రథం అందుబాటులో ఉంటుందని కావలసిన వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని సంస్థ కార్యదర్శి దీవి లీలాకృష్ణ తెలిపారు. గతంలో చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ సంస్థ స్వంత ఇల్లు లేని వారు అపరకర్మలు నిర్వహించుకునేందుకు వీలుగా కొత్తపేట రోడ్డులో షెడ్ ను ఆధునీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ గోపాలకృష్ణ, సభ్యులు కమ్మిలి ప్రసాదు బండే శ్రీనివాస్ అన్నపరెడ్డి కృష్ణ యాసం శోభన్ బాబు చింతలపూడి శేఖర్, అద్దేపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్టర్‌లో కౌలు రైతుల పేర్లు నమోదు చేయండి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిగా ఉన్న కౌలు రైతుల ఎడల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని రైతు కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వ విధానాన్ని ఎద్దేవా చేశారు. రాష్ట్ర కౌలు రైతుల సంఘం పిలుపులో భాగంగా మూడవరోజు ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం కంభంపాడులో మండల వ్యవసాయ అధికారి టిప్పు సుల్తాన్ కు గొల్లమండలలో ఆర్ బి కే అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ కి ఏ కొండూరు ఆర్ బి కే లో అసిస్టెంట్ సురేష్ కి ఫార్మర్ రిజిస్టర్ లో కౌలు రైతుల పేర్లను నమోదు చేయాలని వారికి కూడా విశిష్ట గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని వ్యవసాయ కూలీలు భూమిలేని పేద రైతులు వేలాది రూపాయలు అప్పులు తెచ్చి భూ యజమాని వద్ద ఎకరాకి 20 వేల నుండి 30 వేల రూపాయల వరకు భూమి కౌలుకు తీసుకొని అపరాలు కూరగాయలు ఆహార, వాణిజ్య పంటలు కౌలు రైతులే పండిస్తున్నారని అయినా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అమలు చేస్తున్న పథకాలు, వడ్డీ రాయితీ బ్యాంకు రుణాలు కౌలు రైతులకు అందడం లేదని ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులు సంభవించి పంటలు దెబ్బతిన్నప్పుడు ఇచ్చే బీమా పరిహారం ఇన్పుట్ సబ్సిడీ రైతులకే చెందాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కనీసం గుర్తింపు కార్డు కావాలన్నా భూ యజమానులు సంతకం పెట్టాలని 20 19 లో తెచ్చిన ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టంలో ఈ నిబంధన చేర్చడంతో భూ యజమానులెవ్వరు కౌలుదారుకు సంతకం పెట్టడం లేదని అందువల్ల బ్యాంకులు ఇచ్చే హామీలేని పంట రుణాలు కూడా కౌలు రైతులకు దక్కడం లేదని పూర్తిగా అప్పులు ఊబిలో దిగిపోయి బలవన్మారణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దేవాదాయ ధర్మాదాయ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులకు వ్యవసాయ ఉద్యాన, బ్యాంకులో ఇచ్చే పంట రుణాలు తదితర పథకాల అమలు చేయాలని అప్పుల ఊబిలో కూరుకుపోయి మరణించిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రైతు నాయకులు దాడి ఆదినారాయణ. గొల్లమండల భుజంగరావు, వీరమల్ల సామేలు,పంబి మోహనరావు,అక్క సాని రాఘవులు, పి లక్ష్మీ కుమారి, ఎం.జ్యోతి,అక్క సానిసుధారాణి,తేళ్లూరి సంగీతరావు, ఏ దుర్గారావుబి.సోమ నాయక,బి.లక్ష్మనాయక్ గద్దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గోళ్ళమూడి చెక్ డాం బ్రిడ్జి నిర్మాణానికి రి ఎస్టిమేషన్


**నందిగామ, మార్చి 27, మేజర్ న్యూస్ :** మండలంలోని గోళ్ళమూడి గ్రామానికి చెక్ డ్యాం బ్రిడ్జి నిర్మాణానికి వెల్లంకి వరకు రహదారి విస్తరణ కొరకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి నిరంతరం పాటుపడుతూ గోళ్ళ ముడి గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజల శ్రేయస్సు కొరకు తాగునీరు సాగునీటికి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఇటువంటి గొప్ప కార్యానికి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాస రావు శ్రీకారం చుట్టిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలంటే గ్రామ ప్రజల సహకారంతో వీలైనంత తొందరగా చెక్ డ్యాం, బ్రిడ్జి నిర్మాణం ఎస్టిమేషన్ వేశారు. వంతెన నిర్మాణం ద్వారా గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఉండదు, సాగునీరు తాగునీటికి ఇబ్బంది ఉండదు. ఇదంతా ఒక ఎత్తైతే బ్రిడ్జి దగ్గర నుంచి వెల్లంకి వరకు రోడ్డు విస్తరణ ఏదైతే ఉందో అది మన రాజధాని అవుటర్ రింగ్ రోడ్డుకు అతి సమీపంలో గ్రామం ఉంటుంది. గొల్లమూడి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న టిడిపి నాయకులు గారిపర్తి శ్రీనివాసరావు కృషి కు కూటమి నాయకులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ అధ్యక్షుడు పల్లాను కలిసిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మార్చి 27 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ను పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలువురు సీనియర్ నాయకులతో కలిసి ఆయన పార్టీ అధ్యక్షుని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని ఆయనకు వివరించారు. పార్టీ పరంగా నాయకులు, కార్యకర్తలు పడుతున్న కృషిని, అలాగే గత ఎన్నికలలో తన గెలుపుతో పాటు ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికల్లో కూడా పార్టీ అభ్యర్థి గెలిచేందుకు చేసిన కృషిని వివరించారు. రానున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో పార్టీ కోసం శ్రమించే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించే విధంగా చూడాలని కోరారు. ఇప్పటికే తాను పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను పార్టీ కార్యాలయానికి పంపించినట్లు కుమార్ రాజా తెలిపారు. వీటిపై స్పందించిన పల్లా శ్రీనివాసరావు పార్టీ కోసం కష్టపడే వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని తప్పనిసరిగా వారికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పార్టీ సీనియర్ నాయకులు వల్లూరుపల్లి గణేష్, లింగమనేని రామలింగేశ్వరరావు, వీరపనేని శివరాం, ఘంటా సురేష్, సూరపనేని వెంకట సత్యనారాయణ, చలసాని రమేష్ చౌదరి (చంటి), గొట్టిపాటి శ్రీధర్, గిరిబాబు తదితరులు పల్లా శ్రీనివాసరావును కలిసిన వారిలో ఉన్నారు.

## సాయిరెడ్డి చెరువును పునరుద్ధరించనున్న అమెజాన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సమీపంలో ఉన్న సాయిరెడ్డి చెరువు వద్ద అమెజాన్ ఇండియా చేపట్టిన పునరుద్ధరణ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత చెరువు నీటి పరిమాణాన్ని మూడు రెట్లు పెరుగుతుందని భావిస్తున్నారు. స్థానిక పర్యావరణ సంస్థ సే ట్రీస్‌తో కలిసి పనిచేస్తూ, ప్రతి సంవత్సరం కమ్యూనిటీ, పౌర వినియోగం కోసం దాదాపు 300 మిలియన్ లీటర్ల నీటిని నింపాలని అమెజాన్ యోచిస్తోంది. ఇది స్థానిక సమాజానికి ప్రయోజనం చేకూరుస్తుంది. ఒకసారి పూర్తయిన తర్వాత, ఈ ప్రాజెక్ట్ 2027 నాటికి దేశంలోని సమాజాలకు ఉపయోగించే దానికంటే ఎక్కువ నీటిని తిరిగి ఇచ్చే ప్రణాళిక వైపు అమెజాన్ పురోగతి సాధించడంలో సహాయపడుతుంది.

# మొట్టమొదటి నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు సమన్వయంతో కృషి చేయాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వచ్చే మే నెల 1వ తేదీ నాటికి కృష్ణా జిల్లాను మొట్టమొదటి నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 – నాటు సారా నిర్మూలన కార్యక్రమం పై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా పై ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించడానికి నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి నాటు సారా వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక ఆర్థిక దుష్ప్రభావాలను వివరించడంలో సహాయం అందించడమే కాకుండా నాటు సారాను సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలలో అవగాహన పెంచి నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ అధికారులు అందరూ కలిసికట్టుగా కృషిచేసి వచ్చే మే నెల ఒకటో తేదీ నాటికి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 2016లో నవోదయం చేపట్టినప్పుడు ఎక్సైజ్ మంత్రిగా తాను 13 జిల్లాలకు గాను 11 జిల్లాలను నాటు సారా రహిత జిల్లాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి ఎక్సైజ్ డిపార్టెంట్లో ఎన్ఫోర్స్మెంట్ లేదని, రాష్ట్రం ఆదాయం లేక బాగా నష్టపోయిందన్నారు. ప్రజలు అనారోగ్యం పాలయ్యారన్నారు. 2019 మొదట్లో తెలంగాణకు మనకు ఎక్సైజ్ ఆదాయంలో 4 వేల కోట్ల రూపాయల తేడా ఉండేదని, అదే 2024 లో చూస్తే 40 వేల కోట్ల రూపాయల తేడా ఉందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ శాఖలో అధికారులు సిబ్బందిచే నిర్మాణాత్మకంగా పనిచేయిస్తున్నామన్నారు. నాటు సారా తయారీలో మురికి కుంటల నీరు, పనికి రాని నల్ల బెల్లం, యూరియా, చెత్త, మట్టి కలిపి ఉపయోగిస్తారని స్పష్టంగా ప్రజలకు వివరించాలని సూచించారు. నాటు సారా సారా కాచే వారిని గుర్తించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా, సిఎస్ఆర్ నిధుల ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి బడ్జెట్లో నవోదయం కార్యక్రమానికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు గంజాయి నిర్మూలనకుపై కూడా చాలా సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అన్నారు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డి అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం పై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లో నాటుసారా కాచిన, అమ్మిన తీవ్రమైన నేరంగా పరిగణించాలని ఎక్కడ ఎవరు కాస్తున్నారు, ఎవరు అమ్ముతున్నారు నిఘా ఉంచి ఏ బి సి కేటగిరీలోని వారిని గుర్తించి వారిపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే పి.డి. చట్టాన్ని కూడా జాగ్రత్తగాబనాయించాలన్నారు. ఇందుకోసం సచివాలయం, అంగనవాడి, ఏఎన్ఎం తదితర సిబ్బంది సేవలను కూడా వినియోగించుకోవాలన్నారు. జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ నాటు సారా నిర్మూలనకు పోలీస్ శాఖ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో 8 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని వాటిని మారుమూల ప్రాంతాల్లో ఎవరు ఎక్కడ నాటు సారా కాచిన తెలుసుకునే విధంగా వినియోగంలోకి తెచ్చామన్నారు జిల్లాలో 200 కేసులు పట్టుకున్నామని అక్రమంగా తరలిస్తున్న మందు సీసాలను నాశనం చేసేందుకు ఉన్నతాధికారుల అనుమతి కోరామని, అనుమతి రాగానే వాటిని నాశనం చేస్తామని మంత్రికి వివరించారు. అంతకు మునుపు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 14 గ్రామాల్లో సారా నాటు సారా కాశి అమ్ముతున్నట్లు గుర్తించామని వాటిని ఏబీసీ కేటగిరీలుగా విభజించామని ముఖ్యంగా మచిలీపట్నం పెడన, గూడూరు, బంటుమిల్లి, గన్నవరం మండలాల్లో సారా కాచి అమ్ముతున్నట్లు గుర్తించామని, ఇప్పటివరకు 129 కేసులు బనాయించి 73 మందిని అరెస్టు చేశామని, నాటు సారా సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 14405 ఫోన్ చేసి చెప్పాలని కోరుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ అధికారులు తో కలసి ఎక్సైజ్ శాఖ రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం గుడివాడకు చెందిన కళాభారతి వీరయ్య ప్రశాంత్, తేజ కళాజాత బృందం నాటు సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించింది. తదనంతరం మంత్రి నాటు సారా వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేసే ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ గంగాధర్ రావు, సహాయ సూపరింటెండెంట్ భార్గవ్, మచిలీపట్నం, ఉయ్యూరు ఆర్డీఓలు స్వాతి, హేలాషరూన్ డి ఆర్ డి ఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, శివప్రసాద్ డిఎస్పి సిహెచ్ రాజా పలువురు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## యాజమాన్యం ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యువతి యువకులకు దిశా నిర్దేశం చేశారు మానవ జన్మ ఎంతో ఉత్తమమైనదని సాటి మనిషికి సహాయం చేసే భాగ్యం ఒక్క మనిషికి మాత్రమే ఉంటుందని అన్నారు. మచిలీపట్నం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కొరకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మచిలీపట్నంలో కర్మాగారాలు ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్య సమసిపోతుందని అన్నారు మచిలీపట్నం అభివృద్ధి కొరకు అనేక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని మచిలీపట్నం క్యాపిటల్ సిటీగా రూపాంతరం చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువతి యువకులు చిన్నచిన్న సమస్యలకు తమ విలువైన జీవితాన్ని ముగిస్తూ కన్నవారికి గర్భశోకాన్ని మిగులుస్తున్నారని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని యువతకుహిత బోధ చేశారు ప్రపంచం సెల్ఫోన్ రూపంలో చేతిలోకి వచ్చిందని దానిని యువత అభివృద్ధి కొరకు ఉపయోగించాలని అన్నారు. బెట్టింగ్ యాప్ ల వలలో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇటువంటి యాప్ లకు దూరంగా ఉండాలని ఉద్యోగ సంపాదన ద్వారా తమకు వచ్చే జీతంలో కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని అది మనకు ఆపద సమయంలో ఆదుకుంటుందని తెలిపారు. యన్ఐటీ యాజమాన్యం పట్టభద్రులైన యువతీ యువకులకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని సంస్ట ప్రతినిధుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాబ్ మేళా ఏర్పాటు చేసిన యన్ఐటీ యాజమాన్యం తమ సంస్థలలో అర్హులైన అభ్యర్థుల ఎన్నిక కొరకు వివిధ సంస్థల ప్రతినిధులు జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షులు గడ్డం రాజు జనసేన పార్టీ 8వ డివిజన్ ఇంచార్జ్ కర్రీ మహేష్ పట్టభద్రులైన యువతీ యువకులు పాల్గొన్నారు.

## బీఈడీ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన ఉపకులపతి ఆచార్య కె.రాంజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బిఈడి పరీక్షా కేంద్రాలను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బిఈడి మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 25 న జిల్లా వ్యాప్తంగా ప్రారంభం అయ్యాయి. జిల్లా లో ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో 1800 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు. మచిలీపట్నం లో ఆంధ్ర జాతీయ కళాశాల పరీక్షా కేంద్రంను గురువారం ఉపకులపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## క్రికెట్ బెట్టింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు గన్నవరం సిఐ బి వి శివప్రసాద్



**గన్నవరం, మార్చి 27, మేజర్ న్యూస్ :** గన్నవరం సీఐ బి వి శివప్రసాద్ గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. గన్నవరం పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ బి. వి. ప్రసాద్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. యువత, పెద్దవారు ఎవరో తెలియని యాప్ లను ఉపయోగించి మోసపోతున్నారని, తద్వారా ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యలు చేసుకుని జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అలాంటి యాప్‌లను వాడొద్దని హెచ్చరించారు. యాప్ లు కాకుండా బయట క్రికెట్ బెట్టింగ్ లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కఠినముగా శిక్షిస్తామని అన్నారు. అందరికీ క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు వస్తే బెట్టింగ్‌లను నిర్వాహకులు ఎందుకు నిర్వహిస్తారని అన్నారు.

## గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నాని అసుప్రతిలో చేరిన మాట వాస్తవమే..

### వైసీపీ నాయకులు దుక్కిపాటి



**గుడివాడ, మేజర్ న్యూస్:** మాజీమంత్రి కొడాలి నాని గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు ఆయన అనుచరుడు వైసిపి నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడాలి వెంకటేశ్వర్రావు(నాని)కి హృద్రోగ సమస్యలున్నాయని వైద్యులు నిర్ధారించారన్నారు. కొన్నిరోజులుగా వైద్య పరీక్షలు చేయించుకున్న ఆయనకి గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు వైద్యులు గుర్తించారని, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయన చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే దీనికి సంబంధించిన ఆపరేషన కూడా చేయాల్సి ఉంటుందని వైద్యులు తెలిపినట్లు చెప్పారు. గుడివాడలో పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో కొడాలి నాని ఈ విషయాన్ని మాకు వెల్లడించలేదన్నారు. మాజీ సీఎం వైయస్. జగన్మోహన్రెడ్డి డాక్టర్లతో మాట్లాడి నానికి ఉన్న అనారోగ్యంపై వాకబు చేయడంవల్ల, నానికి హృద్రోగ సమస్యలున్నట్టుగా మాకు తెలిసిందన్నారు. కొడాలి నానికి అందిస్తున్న చికిత్స విజయవంతం కావాలని, వెంటనే కోలుకోవాలన్నారు.

## టిడ్కో కాలనీలో డ్రోన్తో నిఘా.. ముగ్గురు అరెస్ట్



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ రూరల్ ఎస్ఐ చంటిబాబు, సిబ్బంది గురువారం టిడ్కో కాలనీలో డ్రోన్ ఆధారిత పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగంగా మద్యపానం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. టిడ్కో పరిసర ప్రాంతాలలో పోలీస్ నిఘాతో పాటు డ్రోన్ పర్యవేక్షణ ఉంటుందని ఎస్ఐ చెప్పారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 508 మెగా నేత్రాలు



## నేరాల నియంత్రణలో దిక్సూచిగా జగ్గయ్యపేట

## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## హోంమంత్రి వంగలపూడి అనిత

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రజా భద్రతే లక్ష్యంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 508 సీసీ కెమెరాలను గురువారం హోంమంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర హోంశాఖా మాత్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య,, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ... సి.సి. కెమెరాల నేరాల నియంత్రణలో జగ్గయ్యపేట దిక్సూచిగా నిలుస్తుంది. జగ్గయ్యపేటలో 508 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముఖ్య కారణం అయిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యని, సీపీ రాజశేఖర్ బాబు నేతృత్వంలోని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి రక్షిస్తాం అని, నా నియోజకవర్గం పాయకరావుపేట నియోజకవర్గంలో కూడా సీసీ టీవీల ప్రాజెక్టు అమలు చేస్తామని, కొన్ని రోజుల కిందటే 1000సీసీ కెమెరాలు, 28 డ్రోన్ ల ఏర్పాటు చేశాంటీవ, ఫ్రిడ్జి, ఏసీలతో పాటు ప్రతి ఇంట్లో సీసీ కెమెరా కూడా ఉండాలని, సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో నేరస్థులు చెల్లాచెదురవుతున్నారు. విజయనగరంలో లారీలో కూర్చుని పేకాటడుతున్న వారిని డ్రోన్ తో పట్టుకోవడం జరిగిందని, మద్యం, డ్రగ్స్, గంజాయి, పేకాట వంటి అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపామన్నారు. పోక్సో యాక్ట్ మాత్రమే కాదు తప్పు చేస్తే శిక్షపడే చట్టాలకు ప్రచారం కల్పిస్తాం నేరాల నియంత్రణలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి. హెల్మెట్‌లపై జరిమానాలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం అని పోక్సో కేసుల్లో బాధితులు, నిందితులంతా ఎక్కువ నిరక్షరాస్యులే ఉంటున్నారు. ప్రతి ఒక్కరిని రక్షించుకో వడానికే పోలీసులున్నారుని, వారికి సహకరించండి అని అన్నారు. పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో 50 8 కెమెరాలు ఏర్పాటు చేయడం, ప్రతి గ్రామం లోనూ, ప్రతి కుగ్రామం/ శివారు గ్రామాలలో కూడా ఈ సీసీ టి.వి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. దాతల సహకారంతో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటివలన ప్రతి గ్రామం మరీ ప్రతి ఏరియా ఎగ్జిట్, ఎంట్రన్స్‌లలో నిఘా,, భద్రత మరింత సులభతరం అవుతుంది. ఈరోజు ప్రతీ క్రైమ్ కనిపెట్టడంలోనూ, దర్యాప్తులోనూ ఇవి ఉపయోగపడుతున్నాయి. ఈమధ్య విజయవాడ సిటీ లో 350 ఐఫోన్ను దొంగతనం జరిగిన కేసులో, జరిగిన 24 గంటల్లోనే ఆ కేసును సీసీ కెమెరాల ఆధారం గా చేదించడం వాటిని రికవరీ చేయడం అనేది చాలా గొప్ప విషయం. రాష్ట్రంలోనే ఎన్టీఆర్ జిల్లా కేసులు చేధించడం లోనూ, రికవరీ లోను అగ్రగామి గా ఉన్నది. అంతేకాకుండా జగ్గయ్యపేటలోని ప్రతీ పోలీస్ స్టేషన్ కు డ్రోన్ కెమెరాలు ఇవ్వడం జరిగిందని వాటి వలన నిఘా మరింత పెంచడం జరిగింది. ఇప్పటివరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ లో 2500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఇది ఒక మంచి పరిణామం. అంతేకాకుండా సురక్ష కమిటీలు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. రానున్న రోజుల్లో డీజీపీ ఆదేశాలతో సొసైటీ కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి, డీజీపీ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ చాలా అభివృద్ధి చెందుతుంది. దీనిలో భాగంగా సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు, ఇన్వెస్టిగేషన్లో ఏఐ టూల్స్‌ను కూడా ఉపయోగించడం జరుగుతుంది.. నందిగామ నియోజకవర్గంలో కూడా త్వరలో ఇటువంటి సీసీ కెమెరాలు, ప్రభుత్వ విప్ తంగరాల సౌమ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నాం. ఇటువంటి కార్యక్రమానికి ప్రజల భాగస్వామ్యం కూడా చాలా అవసరం. దీనికి ముఖ్య కారకులు అయిన స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకి,వీటి ఏర్పాటుకు స హకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పోక్సో చట్టానికి సంబంధించిన 'స్టాటిస్టిక్స్ ఆఫ్ షేప్'పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీ.జీ.పీ. హరీష్ కుమార్ గుప్తా, జగ్గయ్యపేట ఎమెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, డి.సి.పి లు మహేశ్వర రాజు, గౌతమి శాలి, కె.జి వి.సరిత, ఉదయరాణి, తిరుమలేశ్వరరెడ్డి, శ్రీకృష్ణ మూర్తి నాయుడు, ఎ.డి.సి.పి లు జి.రామకృష్ణ, ప్రసన్న కుమార్,సురక్ష కమిటీ కన్వీనర్ నర్సయ్య, ఎ.సి.లు, సి.ఐ.లు, సబ్‌ఇన్స్పెక్టర్లు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు, జగ్గయ్యపేట నియోజక వర్గ ప్రజలు పాల్గొన్నారు.





# చిక్కవరం గ్రామంలో పవిత్ర సిలువ మార్గం



**గన్నవరం, మార్చి 27, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం, చిక్కవరం గ్రామంలో ఫాదర్ తోకల సురేష్ పర్యవేక్షణలో పవిత్ర సిలువ మార్గాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆర్.సి.యం దేవాలయం నుండి పవిత్ర సిలువ మార్గాన్ని ఆచరిస్తూ బయలుదేరిన క్రైస్తవ సోదరులు పలు ప్రధాన సెంటర్లు, కూడళ్లు వద్ద ప్రభువైన ఏసుక్రీస్తు శ్రమ దినాల్లో అనుభవించిన పలు ఘట్టాలను స్మరించుకుంటూ, 14 స్థలాల వద్ద క్రైస్తవ భక్తి గీతాలు ఆలపిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ తోకల సురేష్ క్రైస్తవ భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, తండ్రి యెహోవా దేవుని ఆజ్ఞ మేరకు ప్రపంచంలో మానవుడు చేస్తున్న పాపాలు పెరిగిపోవడంతో అక్రమాలు, అన్యాయాలు, దోపిడీలు, ఒకరిపై ఒకరు దాడులు పెచ్చురిల్లి పోవడంతో మానవాళికి పాపాల నుండి విముక్తిని ప్రసాదించడానికి యేసుక్రీస్తు ను ఈ లోకానికి పంపించడం జరిగిందన్నారు. అనేక అద్భుత క్రియల ద్వారా ఏసుక్రీస్తు తన తండ్రి ఆజ్ఞ మేరకు ఈ లోకంలో సుమారు 30 సంవత్సరాలు జీవించి, అనేకమంది సువార్తికులను తయారుచేయడం జరిగిందన్నారు. ఏసుక్రీస్తును అప్పటి రాజులు కక్ష కట్టి ఆయనపై లేనిపోనీ ఆరోపణ మోపి సిలువుపై కొట్టి చంపే విధంగా శిక్షను వేయడం జరిగిందన్నారు. ఆయన ఎలాంటి పాపము చేయకుండా కేవలం మనకోసం మాత్రమే అనేక శ్రమలు అనుభవించి, సిలువుపై కొట్టబడ్డారని తెలిపారు. ఆయన శిలువపై మృతి చెంది సమాధి చేయబడి మూడవ రోజున తిరిగి లేచి మన పాపాలను పరిహరించడం జరిగిందన్నారు. ఆయన పొందిన శ్రమలను గుర్తుకు తెచ్చుకుంటూ క్రైస్తవులమైన మనం పాపాలను విడనాడి, తోటి వారికి ఆదర్శంగా నిలవాలని ఉద్బోధించారు. సిలువ మార్గం, ప్రత్యేక ప్రార్థనలలో ఉపదేశి దోమతోటి పవన్ కుమార్, సంఘ పెద్దలు తంగేళ్లమూడి అచ్చయ్య, నువ్వుల సురేష్, ఊడిగా లోకేష్, డాన్ బాస్కో యూత్ సభ్యులు, మరియదళ సభ్యులు పాల్గొన్నారు.



## శేరీకల్వపూడి ఉపసర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం శేరీ కల్వపూడి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఉపసర్పంచ్ ఎన్నికలో టీడీపీకి చెందిన గోగులమూడి వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీకి నలుగురు సభ్యులు, వైసీపీకి నలుగురు సభ్యులు ఉన్నారు. ఒప్పందంలో భాగంగా ఉపసర్పంచ్ వైసీపీకి దక్కాల్సి ఉంది. వైసీపీ వార్డు సభ్యుల్లో ఒకరిని రాజీనామా చేయించడంతో వైసీపీ సంఖ్య మూడుకు పడిపోయింది.. దీంతో నలుగురు సభ్యుల మెజారిటీతో టీడీపీ సభ్యురాలు జి.వెంకటేశ్వరమ్మ ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఆప్కో చేనేత వస్త్రాలపై 30% శాతం ప్రత్యేక తగ్గింపు

### కొన్ని రకాల వస్త్రాలపై 50% వరకు రాయితీ

**విజయవాడ, మార్చి 27, మేజర్ న్యూస్ :** అన్ని రకాల చేనేత వస్త్రాలపై 30% శాతం ప్రత్యేక తగ్గింపుతో పాటు కొన్ని రకాల వస్త్రాలపై 50% వరకు ఇవ్వడం జరుగుతుందని ఆప్కో మండల వాణిజ్యాధికారి డి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని ఆప్కో విక్రయశాలలతో పాటు ఆప్కో హ్యాండ్లూమ్స్.కామ్ అమెజాన్, ఫ్లిఫ్కార్ట్ వంటి ఆన్లైన్ సంస్థలలోను 30, కొన్ని రకాల వస్త్రాలపై 50 శాతం ప్రత్యేక రాయితీ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించడంతోపాటు, ఆప్కో వస్త్రాలను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా తగ్గింపు ఇవ్వడం జరుగుతున్నదన్నారు. ఆప్కో షోరూమ్ లతోపాటు ఆన్లైన్లోనూ మాధవరం, వెంకటగిరి, ఉప్పాడ, బందరు, రాజమండ్రి, మంగళగిరి చేనేత చీరలు, బెడ్ షీట్స్, లుంగిస్, టవల్స్ రెడీమేడ్ వస్త్రాలు అందుబాటులో ఉంటాయన్నారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమకు చేయూత నందించాలని ఆప్కో మండల వాణిజ్యాధికారి డి. వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో కోరారు.

## శిశు గృహాలో నాలుగు నెలల పాప దత్తు

**విజయవాడ, మార్చి 27, మేజర్ న్యూస్ :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఎన్టీఆర్ జిల్లా వారి సంరక్షణలో నడపబడుచున్న శిశు గృహాలో అమృత అనే సుమారు నాలుగు నెలల పాపని గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా కేంద్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ద్వారా నడపబడుచున్న సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ లో అప్లై చేసుకున్న హైదరాబాద్ దంపతులకు (కారా రిఫరల్ వచ్చిన తరువాత ప్రక్రియ పూర్తి అయిన తదుపరి )దత్తత ఇవ్వటం జరిగింది. జిల్లా కలెక్టర్ దత్తత పొందిన తల్లి తండ్రులతో మాట్లాడుతూ వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. పాపను బాగా చదివించమని, అన్ని విధాల కావలసిన సకల సౌకర్యాలు కల్పించవలసిందిగా వారికి తెలియజేశారు. పాపని దత్తత ఇస్తూ ప్రొసీడింగ్స్ వారి చేతికి అందించారు.

### మైనర్ బాలికపై అత్యాచారం చేసి, గర్భవతిని చేసిన కేసులో

## నిందితుడికి 20 సం.లు కఠినకారాగార జైలు శిక్ష

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వై. యస్.ఆర్ కాలనీలో నివసించే ఫిర్యాధికి వివాహమై భర్తతో కలసి తన ఇద్దరూ కూతుళ్లు తో నివాసం ఉంటుండేది.అందులో చిన్న పాప వయసు సుమారు 13 సం.లు, ఎనిమిదో తరగతి చదువుతున్నది. ఈ బాలికకు అదే ఏరియాకి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి పరిచయమై ప్రేమిస్తున్నానని వెంటపడి మాయ మాటలు చెప్పి ఇంటిలో ఎవరూ లేని సమయంలో పెళ్లి చేసుకుంటానని చెప్పి బలవంతంగా శారీరకంగా అనుభవించేవాడు. ఫలితంగా మైనర్ బాలిక కడుపు భాగం ఎత్తుగా పెరిగి నొప్పి వస్తుందని తల్లి దండ్రులుకు చెప్పడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు డాక్టర్‌కు చూపించగా మైనర్ బాలిక గర్భవతి అని నిర్ధారణ అవడంతో జరిగిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నిందితుడైన జూటూరి దుర్గా ప్రసాద్ పై ఫిర్యాది అయిన మైనర్ బాలిక తల్లి కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ది.12.07.2022 తేదిన ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పై పోలీసు వారు పోక్సో యాక్ట్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి వెస్ట్ జోన్ ఎ.సి.పి. కె. హనుమంత రావు సదరు కేసును దర్యాప్తు చేసి నిందితుడైన జూటూరి దుర్గా ప్రసాద్ ను ది.12.07.2022 తేదిన అరెస్ట్ చేసి చీఫ్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్‌లో హాజరు పరచి రిమాండ్ కు తరలించారు. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేశారు. విచారణ అనంతరం నిందితుడు అయిన జూటూరి దుర్గా ప్రసాద్ (19)పై నేరం ఋజువైనందున గురువారం పోక్సో కోర్టు, జడ్జి వి.భవానీ నిందితుడుకి 20 సం.లు కఠినకారాగార జైలు శిక్ష రూ.30వేల జరిమానా బాధిత బాలికకు జరిమానా మొత్తం నుండి రూ.15వేలు, రూ.4 లక్షలు నష్టపరిహారం వచ్చేవిధంగా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీస్ అధారిటీ వారిని ఆదేశించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.కృష్ణ వేణి, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ జగదీశ్వరరావు, అప్పటి వెస్ట్ జోన్ ఎ.సి.పి. కె. హనుమంత రావు, ప్రస్తుత కొత్త పేట పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ చిన్న కొండల రావు సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 14 మంది సాక్షులను విచారించారు.

# నాలుగు పంచాయతీల ఉపసర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం






**పమిడిముక్కల మార్చి 27 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలంలో గురువారం జరిగిన నాలుగు పంచాయతీల ఉప సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. మంటాడ గ్రామ ఉప సర్పంచ్‌గా 10వ వార్డు సభ్యురాలు కాలపురెడ్డి రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పామర్రు మండల ఈవోఆర్డి జి.కిషోర్ ఉపసర్పంచిగా ఎన్నికైన రమాదేవికి ధ్రువపత్రం అందించారు. అలాగే అమీనపురం గ్రామ ఉపసర్పంచిగా ఏడవ వార్డు సభ్యుడు నందేటి దుర్గా ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ సర్పంచ్ దొప్పలపూడి రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ప్రవీణ్ కుమార్ కు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన మొవ్వ మండల ఈఓఆర్డి ఎం.ఎస్.కె.పరమాత్మ ధ్రువీకరణ పత్రం అందించారు. తాడంకి గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా



ఐదవ వార్డు సభ్యురాలు కొల్లి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ సర్పంచ్ జంపాన ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప సర్పంచ్ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఇంచార్జ్ ఎండిఓ కె.వెంకటేశ్వరరావు ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. అలాగే ఫతేలంక గ్రామ ఉపసర్పంచిగా ఆరవ వార్డు సభ్యులు షేక్ లాల్ అహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఉయ్యూరు మండల ఈఓఆర్డి ఎ.ఎస్.ఆర్.కోటేశ్వరరావు ఉప సర్పంచ్‌గా ఎన్నికైన లాల్ అహ్మద్‌కు ధ్రువీకరణ పత్రం అందించి అభినందించారు. కాగా ఎన్నికలు జరిగిన గ్రామ పంచాయతీలలో ఆయా పంచాయతీల కార్యదర్శులు టి.వి. రమణ, టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ఇస్లావత్ భవానిలు ఎన్నికల అధికారులకు సహకారం అందించారు.

# నందిగామ ఎంపీపీగా పెసరమెల్లి రమాదేవి ఏకగ్రీవం





**నందిగామ, మార్చ్ 27, మేజర్ న్యూస్ :** స్థానిక నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఎంపీపీ ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెష్ పార్టీ కమ్మవారిపాలెం ఎంపీటీసీ సభ్యురాలు పెసరవెల్లి రమాదేవిని గురువారం ఎన్నికల అధికారి శ్రీలక్ష్మి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పెసరమెల్లి రమాదేవి ని ఎంపీపీ సీట్ లో కూర్చోబెట్టి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ రమాదేవి ఎంపీపీగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందని, ఎంపీటీసీ సభ్యులందరూ నిబద్ధతతో పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ఉన్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీలో ప్రతిఒక్కరికి అవకాశాలు వస్తాయని ప్రలోభాలకు లోనవ్వకుండా నిలబడిన వారే నిజమైన నాయకులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, నందిగామ మండల జడ్పీటీసీ గాదెల వెంకటేశ్వరరావు, కేడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, పాల్గొని నూతన ఎంపీపీ పెసరమెల్లి రమాదేవికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీకాకుళం ఉప సర్పంచ్ శీలం ఏకగ్రీవం

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల పరిధిలోని శ్రీకాకుళం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా శీలం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. శ్రీకాకుళం పంచాయతీ కార్యాలయంలో శనివారం ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో 2వ వార్డు సభ్యులు తమ్మన పవన్ కుమార్ 7వ వార్డు సభ్యులు శీలం శ్రీనివాసరావును ప్రతిపాదించగా 3వ వార్డు సభ్యులు పామర్తి రాంబాబు బలపర్చగా మిగిలిన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 12వార్డు సభ్యులకు గాను 10 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు శీలం శ్రీనివాసరావును ఉప సర్పంచ్ గా ప్రకటించి సర్టిఫికెట్ అందించారు. సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాస్, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొని ఉప సర్పంచ్ శ్రీనివాసరావును దుశాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎస్సై కె.ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రెండు ఉపసర్పంచి ఎన్నికలు ఏకగ్రీవం

**తోట్లవల్లూరు మార్చి 27 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండల పరిధిలోని రెండు గ్రామ పంచాయతీలలో గురు వారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరి గాయి. ఆయా గ్రామ పంచా యతీలకు ఉప సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని పెనమకూరు గ్రామ పంచాయతీకి గ్రామ సర్పంచ్ నందేటి గంగా భవాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప సర్పంచ్‌గా 10వ వార్డు సభ్యురాలు పేరుబోయిన జేజమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఎన్ని కల అధికారిగా వ్యవహరిం చిన మండల ఈ ఓ ఆర్ డి కె. వెంకటేశ్వరమ్మ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన జేజమ్మకు ధ్రువప త్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యాకమూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా 10వ వార్డు సభ్యుడు బూరి సాంబమూర్తి ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి ఉదయ భాస్కరరావు తెలిపారు. గ్రామ సర్పంచ్ గాదే కనక దుర్గ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంబమూర్తిని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవం గా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన సాంబమూర్తికి ఎన్నికల అధికారి ఉదయ భాస్కరరావు ధ్రువపత్రాన్ని అందించి, అభినందనలు తెలిపారు.




## మెట్రో భూ సేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 27, మేజర్ న్యూస్ :** విజయవాడ మెట్రో భూ సేకరణ ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామని, ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎంఆర్‌సీఎల్) అందించిన ప్రతిపాదనల ప్రకారం ఉమ్మడి తనిఖీలకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం జరిగిన మెట్రోరైలు కార్పొరేషన్ బోర్డు సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా హాజరయ్యారు. సమావేశంలో మెట్రో రైలు ప్రాజెక్టు భూ సేక రణ సంబంధిత అంశాలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఫేజ్–1 విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు భూ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామన్నారు. ఫేజ్–1 కారిడార్ 1ఏ (గన్నవరం–పీఎన్‌బీఎస్), కారి డార్ 1బీ (పీఎన్‌బీఎస్–పెనమలూరు) భూ సేకరణ ప్రక్రియలో భాగంగా వివిధ శాఖల అధికారుల ఉమ్మడి తనిఖీలు, నిధుల అంచనాలతో నివేదిక రూపకల్పన, సామాజిక ప్రభావ అంచనా (ఎస్ఐఏ) అధ్యయనం తదితరా లకు చొరవ చూపడం జరుగుతోందన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా వరకు చూస్తే విజయవాడ సెంట్రల్, ఉత్తర, తూర్పు, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో దాదాపు 10 ఎకరాల సేకరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుం దని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## 50% వడ్డీ మాఫీకి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపులపై 50 % వడ్డీ మాఫీ కి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. పన్ను బకాయల వడ్డీ పై 50% రాయితీ పొందేందుకు మార్చ్ 31, 2025 చివరి తేదీ అని గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో కమిషన్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు అన్నియును ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, నగర పరిధిలోని 286 సచివాలయాల్లోనూ, ప్రతి సచివాలయంలో పన్ను చెల్లింపులకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి పన్ను ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఉన్నవాళ్లందరూ వడ్డీ పై 50% రాయితీని పొందవచ్చు అని తెలిపారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్ డీ కే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సాధారణ త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌను తనిఖీ చేసి గోడౌనుకు ఉన్న సీలును, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు,కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999